లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

మెట్‌పల్లి, జూన్ 30: మెట్‌పల్లి లయన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. క్లబ్ 16వ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం పట్టణంలోని కోదండరామాలయం కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ, వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్లబ్ జిల్లా రెండో గవర్నర్ మోర భద్రేశం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండా రాకేశ్, కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్, జోన్ చైర్మన్ గడ్డం శంకర్‌రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యేను నూతన కార్యవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్, డిస్ట్రిక్ట్, ప్రతినిధులు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, మర్రి భాస్కర్, శ్రీనివాస్‌రావు, వడ్డెపల్లి శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, నాంపల్లి శ్రీనివాస్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: వేదికపై బండలింగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో..

అ'పూర్వ' సమ్మేళనం

మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/రాయికల్/జగిత్యాల రూరల్, జూన్ 30: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల 1998-99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం వెల్లుల్ల శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు రాజు, నరేశ్, శుక్రొద్దీన్, ప్రసాద్, హరీశ్, నవీన్, లక్ష్మణ్, నిర్మల, శివరంజినీ, భారత, స్వప్న, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 2002-03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. రాయికల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్థానిక ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కడకుంట్ల జగదీశ్వర్, ఇందూరి గంగాధర్, బోగ రాము, వాసం దిలీప్, తాటిపాముల శేఖర్, సురతాని భాగ్యలక్ష్మి, వాసాల శ్రీధర్, వీరబత్తిని లక్ష్మణ్, పడాల తిరుపతి, పారిపెల్లి శ్రావణ్, పవన్‌కుమార్, తీగుల్ల రాంరెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని ఓల్డ్ హైస్కూల్ 1987-88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు స్థానిక వెన్నెల గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

రాయికల్: వేదికపై పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

జగిత్యాల రూరల్: పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులు

'రైతు భరోసా'పై అభిప్రాయాలు సేకరిస్తున్నం

సారంగాపూర్: మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వాణి

- జిల్లా వ్యవసాయాధికారి వాణి
- సారంగాపూర్, బీర్‌పూర్‌లో రైతులతో సమావేశం

సారంగాపూర్, జూన్ 30: రైతు భరోసా పథకం అమలు కోసం రైతుల అభిప్రాయాలు సేకరిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి వాణి పేర్కొన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాలతోపాటు కొల్వాయిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయ ఆవరణలో రైతులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం రైతుభరోసా అమలుపై వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఈ నెల 4వ తేదీ వరకు సహకార సంఘాల కార్యాలయాల ఆవరణలో రైతులతో సమావేశాలు నిర్వహించి రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరించనున్నట్లు తెలిపారు. చాలా వరకు రైతులు ఐదు నుంచి పదెకరాలు ఉన్న వారికి మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని తమ అభిప్రాయాలు చెప్పారన్నారు. అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. సీజన్ ప్రారంభానికి 15 రోజుల ముందు పెట్టుబడి సాయం ఇవ్వాలని పలువురు రైతులు చెప్పారు. సమావేశాల్లో బీర్‌పూర్ ఎంపీపీ మసర్తి రమేశ్, కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ నవీన్‌రావు, వైస్ చైర్మన్లు పల్లపు బాపురాజు, వూరడి కొమురెల్లి, దత్తత అధికారి స్వప్న, ఏవో అనూష, సీఈవోలు శివ, తిరుపతి, ఏఈవో వెంకటేశ్, మాజీ సర్పంచ్ గుర్రాల రాజేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మల్యాల, జూన్ 30: పోతారంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ సాగర్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. పదెకరాల్లోపు భూమి ఉన్న వారికి రైతుభరోసా ఇవ్వాలని చాలా మంది రైతులు అభిప్రాయాలు తెలిపారు. ఈ సీజన్ నుంచే ఎకరానికి రూ.7,500 అందించాలని కోరారు. ఇక్కడ మంచిర్యాల సహకార అధికారి రామ్మోహన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం, జూనియర్ అసిస్టెంట్ అశోక్‌కుమార్, సీఈవో గంగాధర్, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెగడపల్లి, జూన్ 30: పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామ సమీపంలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న సుద్దపల్లి గ్రామానికి చెందిన ముంజ రాజు గౌడ్ (28) ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ జాడి రామకృష్ణ తెలిపారు. రాజుగౌడ్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. కాగా, రాజు గౌడ్‌కు భార్య లత, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రక్తదానం

మేడిపల్లి, జూన్ 30: భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామానికి చెందిన ఓ గర్భిణికి 'ఓ' పాజిటివ్ రక్తం అవసరమైంది. కుటుంబసభ్యులు టీఏవైఎస్ భీమారం మండలాధ్యక్షుడు దీపక్‌ను సంప్రదించారు. ఆయన సూచన మేరకు ఎమ్మార్పీఎస్ భీమారం మండలాధ్యక్షుడు చిలివేరి వెంకటేశ్ దవాఖానకు వెళ్లి రక్తదానం చేశాడు.

కథలాపూర్ నుంచి హైదరాబాద్‌కు బస్సు నడపాలి

కథలాపూర్, జూన్ 30: మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు ఉదయం 4 గంటలకు బస్సు నడపాలని మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. మండలంలోని విద్యార్థులు హైదరాబాద్‌లో చదువుతున్నారని, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు స్పందించి హైదరాబాద్‌కు ఉదయం 4 గంటల ప్రాంతంలో బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

టీ-20 కప్ గెలుపుపై సంబరాలు

మేడిపల్లి, జూన్ 30: టీ-20 ప్రపంచ కప్ గెలుపుతో భీమారం మండల కేంద్రంలో ఆదివారం సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి, జాతీయ జెండాతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లి అర్జున్, నాయకులు చెక్కపెల్లి రఘు, సంజీవ్, స్వామి, దయాకర్, శేఖర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహర్షి

మెట్‌పల్లి, జూన్ 30: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీబీ మహర్షి పేర్కొన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఆదివారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీబీ మహర్షి మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని, ప్రతి రోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే అథ్లెటిక్స్ అసోసియేషన్ ద్వారా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు జిల్లా వ్యాప్తంగా 8 నుంచి 12 సంవత్సరాల్లోపు వయసు కలిగిన 260 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తయ్యరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాందాస్, కోశాధికారి కొమురయ్య, పీడీ గంగాధర్, కార్తీక్, శంకర్, రాజశేఖర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించాలి

మల్లాపూర్, జూన్ 30: గ్రామాల్లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్ జిల్లా ఉప గవర్నర్ మోర భద్రేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవీ మాత ఆలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 700 మందికి రేకుర్తి కంటి దవాఖానలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించినట్లు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు తోట రాజారం, కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్లు శివ శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, జోనల్ చైర్మన్ గడ్డం శంకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు దేవ మల్లయ్య, రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, స్వామి, సభ్యులు తోట రాజరెడ్డి, ఇర్రి జైపాల్‌రెడ్డి, ముత్యాల రమేశ్, దారిశెట్టి చిన్నారెడ్డి, సురేశ్‌రెడ్డి, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ జిల్లా ఉప గవర్నర్ మోర భద్రేశం

ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది

మధుసూదన్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు

పెగడపల్లి, జూన్ 30: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గోలి మధుసూదన్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, మధుసూదన్‌రెడ్డి నాణ్యమైన విద్యాబోధనతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. మండల విద్యాశాఖ పక్షాన ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి-శ్రీమతి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, ఆనంద రావు, అంజిరెడ్డి, మధుసూదన్, సుబ్బారావు, ప్రశాంత్, లక్ష్మణ్, మునీందర్, శంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

పురస్కారాలు ప్రదానం

మల్లాపూర్: మల్లేశ్‌యాదవ్‌కు పురస్కారం అందజేస్తున్న అతిథులు కృష్ణ ఆచార్య, ఆర్ఎస్ నంద

మల్లాపూర్, జూన్ 30: తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంత్యుత్సవాల సందర్భంగా అందించిన మహానంది జాతీయ పురస్కారానికి రేగుంటకు చెందిన సామాజిక సేవకుడు గణవేని మల్లేశ్‌యాదవ్ ఎంపికయ్యాడు. కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో ఆదివారం విశ్వకళా విరాట్ వంగల శాంతి కృష్ణ, సినీ హాస్య నటుడు ఆర్ఎస్ నంద, సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ చేతుల మీదుగా మల్లేశ్‌యాదవ్ అవార్డు అందుకున్నారు. మల్లేశ్‌యాదవ్‌కు అవార్డు రావడంపై గ్రామస్తులు, పలు యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్రహీంపట్నం, జూన్ 30: కరీంనగర్‌లోని ఫిలీం భవన్‌లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంత్యుత్సవాలను పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టిన పలువురికి ఆదివారం అవార్డులు ప్రదానం చేశారు. కాగా, కరోనా సమయంలో గ్రామాల్లో పేదలకు వైద్య సేవలందించినందుకు గానూ వేములకుర్తికి చెందిన డాక్టర్ పెంట లింబాద్రికి బుద్ధపూర్ణ అవార్డును అందజేశారు.

అల్లీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

రాయికల్, జూన్ 30: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఆదివారం జగిత్యాలకు చెందిన సరోజినీ మల్టీస్పెషల్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యుడు గొల్లపల్లి రవి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపీలు మోర గణేశ్, మోర వెంకటేశ్, రాజలింగం, భూషణం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల, జూన్ 30: జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం భార్య పద్మావతి ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ జీఆర్ దేశాయ్, మానాల కిషన్ తదితరులున్నారు

కొత్త చట్టాలపై అధికారులకు, సిబ్బందికి శిక్షణ పూర్తి

జగిత్యాల, జూన్ 30: జూలై ఒకటి నుంచి కొత్త నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి వస్తాయని ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త చట్టాలపై పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇచ్చిన శిక్షణ పూర్తయినట్లు తెలిపారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని వెల్లడించారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానం, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సత్వర సేవలందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇబ్రహీంపట్నం, జూన్ 30: వేములకుర్తికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు చాట్ల రమేశ్(62) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులను బీజేపీ మండలాధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ-సత్యం, నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కేంద్ర హోంశాఖ సహాయమంత్రికి వినతి

బండి సంజయ్‌కుమార్‌కు అభివృద్ధి పనుల గురించి వివరిస్తున్న బీజేపీ నాయకులు

కథలాపూర్, జూన్ 30: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఆదివారం వినతిపత్రం ఇచ్చినట్లు బీజేపీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, ఆనంద్‌రెడ్డి, ప్రతాప్ తెలిపారు. కరీంనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిసి ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించి, నిధులు త్వరగా మంజూరు చేయించాలని కోరినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న టీసీఎల్ సభ్యులు

సారంగాపూర్, జూన్ 30: ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు టీచర్స్ క్రికెట్ లీగ్ జగిత్యాల ఆధ్వర్యంలో ఆదివారం బీర్‌పూర్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి జాతర గ్రౌండ్ సమీపంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో టీసీఎల్ చైర్మన్ రమేశ్, మేనేజర్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలిచి ఉండకుండా చర్యలు

మెట్‌పల్లి రూరల్, జూన్ 30: మెట్‌పల్లి తాహసీల్ కార్యాలయం ఎదుట చిన్న పాటి వర్షానికే నీరు నిలిచి ప్రజలు, సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, 'నమస్తే తెలంగాణ'లో ఇటీవల 'చినుకు పడితే' చిత్తడే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు కార్యాలయం ఎదుట సిమెంట్ చూర పోసి నీరు నిలిచి ఉండకుండా చర్యలు తీసుకున్నారు.

తహసీల్ కార్యాలయం ఎదుట పోసిన సిమెంట్ చూర

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

విద్యార్థులను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్

మల్లాపూర్, జూన్ 30: విద్యార్థులు పదో తరగతి చదివేటప్పుడే తమకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ సూచించారు. మండల కేంద్రంలో పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన గుజ్జుల లక్ష్మీనర్సయ్య, బొక్కల శరణ్య, శెవ్వ రిశాంత్, పెరిక కృష్ణ ప్రియను ఆదివారం సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఒడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మున్నూరుకాపు విద్యార్థుల చదువుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు ముత్యాల శంకర్, ప్రధాన కార్యదర్శి సరికెల మహిపాల్, నాయకులు పుప్పాల మహేశ్, సమిండ్ల చిరంజీవి, ఆరె శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్, బొక్కల నాగరాజు, మార్గం నరేశ్, ముత్యాల రమేశ్, కాసారం భూమారెడ్డి, మొరపు జలపతి, కోల రాజేందర్, చెట్లపల్లి రమేశ్, రాజేందర్, ద్యాగ రాజు, భూమేశ్వర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

బీమా చెక్కు అందజేత

కొడిమ్యాల, జూన్ 30: మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిర్ర బానయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా, పార్టీ తరఫున ప్రమాద బీమా రూ. 2 లక్షలు మంజూరయ్యాయి. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం బానయ్య ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, నాయకులు వేణుగోపాల్‌రావు, శరత్, ప్రభుదాస్, సాగర్‌రావు, సల్మాన్, నర్సయ్య, అంజయ్య, పోచయ్య, స్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

జగిత్యాల, జూన్ 30: పట్టణంలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థులు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు గోవాలోని పోరియట్ గ్రౌండ్‌లో ఏకలవ్య స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏకలవ్య స్పోర్ట్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. 15 మంది గల క్రికెట్ టీంలో 11 మంది జ్యోతి హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికార్డులు అప్పగించని ఈవో

- కుంటుపడుతున్న గ్రామ పంచాయతీ పాలన

కొడిమ్యాల, జూన్ 30: కొడిమ్యాల గ్రామ పంచాయతీలో 2023 ఏప్రిల్ నుంచి ఈవోగా పని చేసిన మహేశ్ గత ఫిబ్రవరిలో బదిలీపై వెళ్లాడు. కాగా, తాను పని చేసిన కాలంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు, ఆస్తి పన్ను వసూళ్లు, తదితర వివరాలు అప్పగించలేదు. గ్రామ పంచాయతీకి ఏడాది ఆదాయం రూ. 20 లక్షలు కాగా రూ. 13 నుంచి 15 లక్షలు వసూలు అవుతాయి. మహేశ్ ఫిబ్రవరిలో బదిలీ కాగా నెల పాటు తిర్మలాపూర్ కార్యదర్శి కొమురయ్య పని చేసి వెంటనే బదిలీపై వెళ్లాడు. మార్చిలో వంశీవర్ధన్ బాధ్యతలు చేపట్టాడు. నాలుగు నెలలుగా రికార్డులు అప్పగించకపోవడంతో ప్రస్తుత రికార్డులను నమోదు చేయడానికి ఇబ్బందులు తతెత్తుతున్నాయి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వంశీవర్ధన్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు రికార్డులు ఇవ్వలేదని చెప్పారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

అంజన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, జూన్ 30: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఆదివారం తన పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు సత్కరించి స్వామి వారి లడ్డుప్రసాదం అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కఫీందర్, ఉప ప్రధానార్చకుడు చిరంజీవస్వామి, బీఆర్ఎస్ నాయకులు జనగం శ్రీనివాస్, బద్ధం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి సత్కారం

మల్యాల, జూన్ 30: మల్యాల సహకార సంఘం సీఈవో మిట్టపల్లి గోవర్ధన్ ఉద్యోగ విరమణ పొందగా ఆదివారం సహకార సంఘం అధ్యక్షుడు ముత్యాల రాంలింగారెడ్డి, డైరెక్టర్లు సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాంలింగారెడ్డి మాట్లాడుతూ, గోవర్ధన్ సీఈవోగా నలుగు గ్రామాల రైతులకు 30 సంవత్సరాలుగా సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బుట్టు విజయ్, అనంతరెడ్డి, కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, తాటిపాముల జగదీశ్వర్, గడ్డం రాజేశం, సిబ్బంది శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

సహకార సంఘ సీఈవో గోవర్ధన్‌ను సత్కరిస్తున్న అధ్యక్షుడు, పాలకమండలి సభ్యులు